


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

మంగళవారం 01- 04 - 2025

4 పేజీలు




## రైతులకు ఉపయోగపడే పంట కాలవల గ్రావెల్ రోడ్లకు మహర్దశ.

- రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నను ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధికి నిధులు కొరత లేదు.
- రెండు చిన్న గ్రామాల్లో రూ 1.15 కోట్లతో నాలుగు పంటకాలువ గ్రావెల్ రోడ్ల పనులకు శ్రీకారం.
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...



పాలకొల్లు, మార్చి 31,మనం ప్రతినిధి :గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలతో పాటు రైతులను, వ్యవసాయ శాఖను గాలికి వదిలేసారని,ఎన్డీఏ ప్రభుత్వంలో రైతాంగానికి పూర్వ వైభవం తీసుకొస్తున్నా మని మంత్రి రామానాయుడు అన్నారు.సోమవారం యలమంచిలి మండలం రెండు గ్రామాల్లో నాలుగు పంటకాలవ గ్రావెల్ రోడ్లకు రూ 1.15 కోట్లతో ఆడవిపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి లోపల శ్మశానం దగ్గర ఫీల్డ్ బోది నెం.35 కొంతేరు చానెల్ పై గ్రావెల్ రహదారికి శంఖుస్థాపన,మేడపాడు గ్రామంలో యలమంచిలి రోడ్డులో పెంకిటిశాల వద్ద మేడపాడు బ్రాంచి చానెల్ పై గ్రావెల్ రహదారికి శంఖుస్థాపన,మేడపాడు గ్రామంలో శిరగాలపల్లి రోడ్డు లో ఓ.హెచ్.ఎస్.ఆర్. వద్ద మేడపాడు బ్రాంచి చానెల్ పై గ్రావెల్ రహదారికి శంఖుస్థాపన,మేడపాడు గ్రామంలో దొడ్డిపట్ల రోడ్డులో పెనుమత్రు రోడ్డుకు ఎదురుగా ఇటుకుల బట్టి వద్ద మేడపాడు బ్రాంచి చానెల్ పై గ్రావెల్ రహదారులకు మొత్తం నాలుగు పనులకు భూమి పూజలు,శంఖుస్థాపన శిలాఫలకాలను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు.ప్రతి గ్రామంలో మంత్రి రామానాయుడు ఘన స్వాగతం పలికారు. గత ప్రభుత్వాన్ని ఒక రోడ్డు కూడా వేయలేకపోయారని,గ్రావెల్ రోడ్లు మాకు ఎంతగానో ఉపయోగపడతాయని రైతులు మంత్రి రామానాయుడుని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు పండించుకునుటకు, పండిన పంట ఇంటికి తీసుకుని వచ్చుటకు గ్రావెల్ నిర్మాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.పాలకొల్లు నియోజకవర్గంలో పంటల కాలువల 100 గ్రావెల్ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి, లాభసాటి వ్యవసాయాన్ని రైతులుకి అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు.గత ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను,రైతులను గాలికి వదిలేసి,వ్యవసాయ శాఖను మూతవేశారని అన్నారు. పంట కాలువలు, మురుగు కాలువలలో ఒక తట్ట మట్టి పూడిక తీత పనులు నోచుకోలేదని, వ్యవసాయం,రైతులను గాలికి వదిలేసారని అన్నారు. లాకులు,షట్టర్స్, డోర్స్,రోప్స్ వంటి వాటికి మరమ్మత్తులు మాట అటుంచి కనీసం గ్రీజు వంటి మెయింటినెన్స్ కూడా చేయలేకపోయారని అన్నారు. చంద్రబాబు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే పనులను చేపడుతున్నామని రానున్న రోజుల్లో రైతులకు మంచిరోజులు రాబోతున్నాయని అన్నారు. లస్కర్లకు జీతాలు ఎగ్గొడితే చంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకుని,వారి ఉద్యోగాలకు భద్రత,బరోసా కల్పించారని అన్నారు.రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేయగా నేడు చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద 20 వేలు అందజేయనున్నారని అన్నారు. గత ప్రభుత్వ విధ్వంసం నుంచి నేడు కాలువలు డ్రైన్లలో పూడికైతే తొలగింపు మెయింటినెన్స్ వంటి పనులతో వ్యవసాయాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.రైతులకు చెల్లించాల్సిన రూ 1674 కోట్ల బకాయిలు ఎగ్గొడితే చంద్రబాబు చెల్లించి,రైతులను ఆదుకున్నామని అన్నారు. చంద్రబాబు సమాజంలో మార్పు,పేదరిక నిర్మూలన కోసమే పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండి సహకారాలు అందించాలని మంత్రి రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,నీటిపారుదల శాఖ ఇఇ పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు,డిఇ సి.హెచ్.వెంకట నారాయణ,ఇంచార్చి తహశీల్దారు జి.నరేష్ కుమార్, ఇవోపియార్డి జె.డి.వి.ప్రసాదు, సహాయక ఇంజనీరు వై.వి.ఆర్.నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచి గంటా శాంత కుమారి, నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బొప్పన హరికిషోరు,చిట్టూరి సీతారామాంజనేయులు, బోనం నాని, దేవుళ్ళ రామకోటి,టానంకి కృష్ణ, గంటాసూర్య ప్రకాష్,మాత రత్నరాజు,అరిమిల్లి రామ శ్రీనివాసు,పెనుమత్స రామభద్రరాజు,ఉన్నమట్ల ప్రేమ్ కుమార్,చెరుకూరి అంజిబాబు, కాపిశెట్టి సోంబాబు,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

## చించిలి శ్రీనివాస నెహ్రూ కు ఆడియో విజువల్ సూపర్వైజర్ గా పదోన్నతి



భీమవరం, మార్చి 31,మనం బ్యూరో :జిల్లా సమాచార శాఖ భీమవరం కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంటుగా పనిచేస్తున్న సి.హెచ్.శ్రీనివాస నెహ్రూకు ఆడియో విజువల్ సూపర్వైజర్ గా పదోన్నతి కల్పించి ఏలూరు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం నియమిస్తూ విజయవాడ సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. ఈ మేరకు మార్చి 31న భీమవరం కార్యాలయం విధులు నుండి రిలీవ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు సి.హెచ్. శ్రీనివాస నెహ్రూ ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేయడం జరిగింది.శ్రీనివాస నెహ్రూ ఆడియో విజువల్ సూపర్వైజర్ గా పదోన్నతి పొందడం పట్ల ఏపీఆర్ కె.సత్యనారా యణరాజు, రికారు అసిస్టెంటు డి.సోమరాజు, ఫోటోగ్రాఫర్ పి.వై. రత్నాకర్, సిబ్బంది పి.వీరభద్రం, జె.రాజేష్ బాబు అభినందనలు తెలిపారు.

## గారపాటి తపన చౌదరి కార్యాలయం లో ఉగాది పండుగ పంచాంగ శ్రవణ పూజ





వేలేరుపాడు. మార్చి 31(మనం న్యూస్)ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ఏలూరులో బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గారపాటి. సీతారామాంజనేయ చౌదరి కార్యాలయం లో, గారపాటి. సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగినటువంటి ఉగాది పంచాంగ శ్రావణ, పూజా కార్యక్రమం సందర్భంగా గారపాటి. సీతారామాంజనేయ చౌదరి ,సినీ గాయకులు అనంత శ్రీరామ్ ని అలాగే అక్కడకు వొచ్చిన పెద్దలను కలవడం జరిగినది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీజేపీ కార్య వర్గ సభ్యురాలు, మండల ఇంచార్జ్ బొరగం. వెంకట లక్ష్మి ,జిల్లాబీజేపీ పార్టీ కార్యదర్శి చాట్రాతి. ప్రసాద్ , బీజేపీ పార్టీ వెలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ,వెలేరుపాడు బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి,బీజేపీ జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల. రాము ,మండల కార్యదర్శి పులగం. వెంకట సుబ్బారెడ్డి , మండల ఉపాధ్యక్షుడు బుగ్గల. శివరామ కృష్ణ, , కిసాన్ మోర్చ పైడి మార్ల. కోటిరెడ్డి , తదితరులు పాల్గున్నారు.

## బహుభాషల అధ్యయనం ఎంతో మేలు

### సిలికానాంధ్ర ఉగాది వేడుకల్లో యార్లగడ్డ




విజయవాడ మార్చి 31 మనం బ్యూరో విభిన్న భాషలు నేర్చుకోవడం వ్యక్తిగతంగా ఎంతో ప్రయోజనకరమని, దానివల్ల భాషకు ప్రత్యేకమైన ప్రయోజనం ఉండబోదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. అమెరికా బే ఏరియాలో సిలికానాంధ్ర నిర్వహించిన ఉగాది వేడుకల్లో యార్లగడ్డ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రం జాతీయ ఐక్యతకు సహాయ పడుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ ప్రతిపాదనలో హిందీని తప్పనిసరి చేయలేదని, అయితే మాతృభాషతో పాటు మరో భారతీయ భాషను అధ్యయనాన్ని ప్రోత్సహించడమే దీని ఉద్దేశమని ఆయన స్పష్టం చేసారు. ఏ భాషను నేర్చుకోవాలనేది పూర్తిగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. భారతీయ సంస్కృతి, తెలుగు సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పరిరక్షణలో ప్రవాసాంధ్రులు చేస్తున్న కృషిని లక్ష్మీప్రసాద్ ప్రశంసించారు. విదేశాల్లో నివసిస్తున్నా, తమ మూలాలను మరవకుండా, యువతరానికి తెలుగు సంస్కృతిని అందించేందుకు సిలికానాంధ్ర చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమానికి సిలికానాంధ్ర వ్యవస్థాపకుడు కుచిభొట్ల ఆనంద్ అధ్యక్షత వహించారు. ప్రత్యేక అతిథిగా భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ రెడ్డి హాజరయ్యారు. వేడుకలలో గరికిపాటి వెంకట ప్రభాకర్ ప్రదర్శించిన స్వరరాగావధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం అనంతరం అరిటాకు పై సంప్రదాయ తెలుగు విందు ఏర్పాటు చేసి, ఉగాది ఉత్సవాన్ని మరింత ఆనందోత్సాహభరితంగా మార్చారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట మార్చి 31: మనంన్యూస్. జగ్గంపేట, స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ దిడ్డి వెంకట్రా రాజు వెంకటరత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి మనవలు చక్రవర్తి, వెంకట్రారాజు (చిన్న శ్రీను) ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్ళీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట అన్న క్యాంటీన్ టెండర్లు గెలవడం జరిగిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల



మోహనరావు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, యల్లమిల్లి సీఎం, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, తెలగ రెడ్డి భద్రరావు, కాటేపల్లి భద్రరావు, డేగల సత్తిబాబు, తెలగ రెడ్డి ప్రకాష్, దొమ్మ శ్రీను, వల్లభ శెట్టి కోటేశ్వరరావు, అర్జీ రాంబాబు, తణుకు దుర్గారావు, చింతపల్లి భద్రం, కాపుగంటి బాబులు, దార్లంక నూకరాజు మల్లేపల్లి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో 2,28,813 పెన్షన్లకు రూ. 98.11 కోట్లు విడుదల



- పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి
- క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ మార్చి 31 మనం ప్రతినిధి జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,28,813 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు.సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్డీఏ పీడీ, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో.. స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. మంగళవారం ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్గా సిద్ధం చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్లో నమోదు చేయాల్సి ఉంటుందని.. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, పాఠశాల లేదా కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, సిగ్నల్ సమస్య, నరేగా పనిప్రాంతం.. తదితర కారణాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.టెలీకాన్ఫరెన్స్లో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి నారాయణమ్మకు ఘన సత్కారం

### టిడిపి అభివృద్ధి లక్ష్యంగా నిస్వార్థ సేవలు



విజయవాడ మార్చి 31 (మనం ప్రతినిధి ) తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అన్న నందమూరి తారక రామారావు 1982 లో పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు నిస్వార్థంగా అనేక సేవలు చేస్తూ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సీనియర్ నేత ముక్కంటి నారాయణమ్మను ఆ పార్టీ నేతలు అభినందించి సత్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఎంత మంది పార్టీలో పని చేశారు వారు అందించిన సేవలు పార్టీకి వారు నిస్వార్థంగా కష్టపడుతున్న తీరు పార్టీ సీనియర్ నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపి కేసినేని చిన్ని మాట్లాడుతూ నారాయణమ్మ నిస్వార్థంగా పార్టీ కోసం కష్టపడుతున్నారని అటువంటి వారిని గౌరవించుకొని సత్కరించడం మన అదృష్టంగా భావించాలన్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఆ పార్టీ సీనియర్ నేతలు చెన్నుపాటి గాంధీ, జాస్తి సాంబశివరావు పలువురు పార్టీ నేతలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

## నాలుగున్నర దశాబ్దాల జర్నలిస్టు అన్నవరపు బ్రహ్మయ్య

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉగాది పురస్కారం



విజయవాడ, మార్చి 31. (మనం ప్రతినిధి) నాలుగున్నర దశాబ్దాల జర్నలిస్టు అన్నవరపు బ్రహ్మయ్యకు ఉగాది పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా అందజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ-దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకల సందర్భంగా సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్యకు ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం ఉదయం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన వేడుకలలో ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. అన్నవరపు బ్రహ్మయ్య దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా పత్రికా రంగంలో వివిధ హోదాలో పని చేయడమే కాకుండా 12 గ్రంథాలను రచించారు. అనేక గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ ఎస్కే జోషి రాసిన ఎకో టి కాలింగ్ అనే ఇంగ్లీష్ పుస్తకాన్ని సుపరిపాలన పేరుతో తెలుగులోకి అనువాదం చేశారు. వీరికి గతంలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వారి కీర్తి పురస్కారం, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు విశిష్ట సేవా పురస్కారం, తెలుగు, సాంస్కృత అకాడమీ మాతృభాషా దినోత్సవం తెలుగు పురస్కారం వంటి అనేక అవార్డులు పురస్కారాలు అందుకున్నారు.

## రంజాన్ సందర్భంగా హెచ్ ఓ కన్వెన్షన్ లో ప్రార్ధనలు





విజయవాడ మార్చి 31 ( మనం ప్రతినిధి) రంజాన్ సందర్భంగా భవానిపురం ఊర్మిళా నగర్ వద్ద ఉన్న హెచ్ ఓ కన్వెన్షన్ లో వందలాది మంది ముస్లిం సోదరులు రంజాన్ ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఉమర్ ఫారుక్ సిద్ధిక్ ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందేశాన్ని వివరించారు.ప్రపంచ మానవాళి శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రార్ధనలు నిర్వహించడం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షులు ఎస్ కె. బాజీ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా రంజాన్ పండుగను ప్రజలంతా జరుపుకుంటున్నారని చెప్పారు. ప్రతిఏటా హెచ్ ఓ కన్వెన్షన్ లో రంజాన్ ప్రార్ధనలు నిర్వహిస్తున్నందుకు కన్వెన్షన్ అధినేత దుర్బేసుల హుస్సేన్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్బేసుల హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ హెచ్ ఓ కన్వెన్షన్ లో రంజాన్ ప్రార్ధనలు నిర్వహిస్తుండటం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు మున్నా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ ప్రార్ధనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులకు దుర్బేసుల ఖాసిం సోదరుల ఆధ్వర్యంలో పాయసంను పంపిణీ చేశారు.

## కుమ్మరిపాలెం సెంటర్లో రంజాన్ వేడుకలు

### వైకాపా నేత బషీర్ కు సత్కారం



విజయవాడ మార్చి 31 ( మనం ప్రతినిధి ) రంజాన్ పురస్కరించుకొని కుమ్మరిపాలెం సెంటర్లో వైకాపా ఎన్టీఆర్ జిల్లా అధికారి ప్రతినిధి పొదిలి చంటిబాబు ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత బషీర్ ను శాలువాతో సత్కరించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు డిజెపి కెనడి, లేళ్ల లాజర్, ఏలూరు వెంకన్న, పెదబాబు, ఉమా, రాచమల్ల సుధాకర్, సురభి వెంకట్రావు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రోతులను మైమరిపించిన కవి పరబ్భృతముల కవిత పద్యాలు



భీమవరం మార్చి 31 మనం న్యూస్ :శ్రీరామరాజ భూషణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో భీమవరం శ్రీమహిషాసుర మర్ధిని భీమేశ్వర స్వామి దేవస్థానంలో చేపట్టిన ఉగాది కవి సమ్మేళనం అందరినీ ఆకట్టుకుంది. కవి పరబ్భృతములు బ్రహ్మశ్రీ కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ, ఆచార్య, డా ఎస్టివి రాజగోపాలాచార్యులు, బ్రహ్మశ్రీ చిలకమర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి, ఇందుకూరి వెంకట లక్ష్మీపతిరాజు, డా జి రామకృష్ణంరాజు, సరికొండ నరసింహరాజు, పెరవలి మహాలక్ష్మీ భ్రమరాంబ, అల్లూరి రవివర్మలు వారి కవిత్రియాలను గుళిపించారు. ఆద్యంతం చూపరులను కట్టిపడేశారు. ముందుగా డా సిరియాల గౌతమ్, డా కోసూరి రామలక్ష్మి, డా యిర్రింకి లక్ష్మి, డా ప్రియాంక వర్మ, డా ప్రియాంక చుండూరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు నడింపల్లి వెంకట్రామరాజు, రాయప్రోలు భగవాన్ మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలను, తెలుగు మూలాలను మర్చిపోకుండా వేడుకలను నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో తూలతూగాలని అన్నారు. కార్యక్రమంలో సాహిత్య పరిషత్ సభ్యులు మంతెన రామకుమార్ రాజు భట్టిప్రోలు శ్రీనివాసరావు, రాయప్రోలు శ్రీనివాసమూర్తి, డా " కాట్రేడ్డి సత్యనారాయణ, బొండా రాంబాబు, కొండేటి శివకుమార్,నడింపల్లి మహేష్,దాసరి అమర మోహన్, సాహిత్యఅభిమానులు పాల్గొన్నారు.

## వడాలి లో సిసి రోడ్లు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కామినేని



ముదినేపల్లి మార్చి 31 మనం న్యూస్ : కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముదినేపల్లి మండలంలో వడాలి , చినకామనపూడి , పెదకామనపూడి , చిగురుకోట గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభించారు. అనంతరం ముదినేపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. ఏకే స్పెషాలిటీ క్లినిక్ డయాగ్నొస్టిక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి , జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకయ్య , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు సత్యవోలునాగలక్ష్మి ఎన్డీఏ నాయకులు బొర్ర చలమయ్య , దావు నాగరాజు , చలసాని జగన్మోహన్రావు , కొత్తూరి విఠల్ , యర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహా నగరాలకు దీటుగా..

# మిత్ర హాస్పిటల్లో అత్యాధునిక వైద్య సేవలు

- అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నూతన ఆసుపత్రి ప్రారంభం
- పారదర్శకంగా రోగ నిర్ధారణ.. పరిపూర్ణ వైద్య చికిత్సలు.. అత్యున్నత ఫలితాలు
- అందుబాటులో ఎన్టీఆర్ వైద్యసేవ చికిత్సలు
- ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని డాక్టర్ కె. దుర్గా నాగరాజు వెల్లడి



గాంధీనగర్ మార్చ్ 31 మనం న్యూస్: మహానగరాలకు దీటుగా ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో మిత్ర హాస్పిటల్ ప్రారంభమైంది. ఉగాది పర్వదినం సందర్భంగా సూర్యారావుపేట నరసింహనాయుడు వీధిలో నూతన హాస్పిటల్ ను ఆదివారం లాంఛనంగా ఆరంభించారు. అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో చికిత్సలందించేలా మిత్ర హాస్పిటల్ ను తీర్చిదిద్దారు. ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె. దుర్గా నాగరాజు, యూరాలజిస్ట్ డాక్టర్ సతీష్ మద్రివాడ, పీడియాట్రిక్ అండ్ నియోనేటల్ సర్జన్ డాక్టర్ కె.వి. రవికుమార్, అనస్థిషియాలజిస్ట్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు.. ఈ హాస్పిటల్ నందు సేవలందిస్తారు. మిత్ర హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ దీనదయాళన్, స్పైన్ సర్జన్ డాక్టర్ అజోయ్ ప్రసాద్ శెట్టి, యూరాలజిస్ట్ డాక్టర్ సుబ్బారావు చోడిశెట్టి, ఏజీహెచ్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్, కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ పి. చంద్రశేఖరరావు తదితర ప్రముఖులు పాల్గొని, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. దుర్గా నాగరాజు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని అన్నారు. పారదర్శకంగా రోగ నిర్ధారణ, పరిపూర్ణ వైద్య చికిత్సల ద్వారా అత్యున్నత ఫలితాలు సాధిస్తామని వెల్లడించారు. తమ హాస్పిటల్ నందు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అల్పాదాయ వర్గాల వారికి వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. మహా నగరాలకు దీటుగా అత్యాధునిక ప్రమాణాలతో చికిత్సలందిస్తామని డాక్టర్ దుర్గా నాగరాజు పేర్కొన్నారు.

## ర్యాలి గ్రామంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ జరపాలి క్రైస్తవ సంఘాల డిమాండ్. జరిగింది ప్రమాదం కాదు హత్యేనని ఆందోళన.**





ఆత్రేయపురం మార్చి 31 మనం న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో, క్రైస్తవ సమాజంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి తీరని లోటని, గత కొన్ని రోజుల నుండి అయన మృతిపై వస్తున్న వదంతులపై జరుగుతున్న పరిణామలపై సమగ్రమైన దర్యాప్తు చేసి, ఆ కుటుంబ సభ్యులకు సరైన న్యాయం చెయ్యాలని ర్యాలి గ్రామంలో గల క్రైస్తవ సంఘాల నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఎస్సీ పేట లూథరన్ చర్చి నుండి శాంతి ర్యాలీ ప్రారంభించి గ్రామంలో ముఖ్యమైన కూడళ్ళలో నిర్వహించారు. అనంతరం ప్రవీణ్ పగడాల కు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజుల క్రిందటే పాస్టర్ ప్రవీణ్ పగడాల సోషల్ మీడియాలో మాట్లాడుతూ, ఇప్పటి వరకు అన్నదముల్లా కలిసి మెలసి ఉంటున్న ప్రాంతాల్లో మనుషుల మధ్య, మతాలు, కులాలు మధ్య చిచ్చుపెట్టేలా చేస్తున్నారని అలాంటి వారిపై ప్రభుత్వం ద్రుష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మతోన్మాదులుతో తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాల్సిందిగా కొరరన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ ఆయనకు రక్షణ కల్పించలేదని విమర్శించారు. ఆయన చనిపోయిన రోజు నుండి పోస్టుమార్టం సమయం వరకు పూర్తి పరిణామాలు చూస్తుంటే అనుమానం కలగక మానదన్నారు. అయన మరణం ప్రమాదవ సాత్తు జరిగినట్టు లేదని, మతోన్మాదులే ఆయనను హతమార్చి ఉండొచ్చని, పోలుసులు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా సమగ్ర విచారణ జరిపి చనిపోయిన ప్రవీణ్ కుటుంబ సభ్యులకు, క్రైస్తవ సంఘాలకు భరోసా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ సరైన న్యాయం జరగలేదని అనిపిస్తే యావత్ క్రైస్తవ సమాజం గ్రామ స్థాయి నుండి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం పై న్యాయ పోరాటం చెయ్యడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ర్యాలి గ్రామ లూథరన్ సంఘ పాస్టర్ జయ జేసు దాసు, క్రీస్తు సంఘ వ్యవస్థాపకులు జయపాల్, మిగిలిన సంఘాల పాస్టర్లు, సంఘస్తులు, యూత్ వారు అధికసంఖ్యలో పాల్గొని నినదించారు.

## అందరి మన్ననలు పొందిన ఉద్యోగి శ్రీనివాస్ మంత్రి నిమ్మల రామానాయుడు





పాలకొల్లు, మార్చి 31,, మనం ప్రతి నిధి:సేవా దృక్పథం లో ప్రజలు, ఉన్నత మరియు క్రింది స్థాయి ఉద్యోగుల అందరి మన్ననలు పొందిన ఉద్యోగి శ్రీనివాస్ అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పంచాయితీ రాజ్ గ్రామీణ రక్షిత మంచి నీటి సరఫరా పథకం లో 41 సంవత్సరాల పాటు వర్క్ ఇన్స్పెక్టర్ నుంచి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన మండెల శ్రీనివాస్ కు సోమవారం నాడు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ పి శ్రీనివాస్ అధ్యక్షతన పాలకొల్లులో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొని మాట్లాడారు. మరో ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ ఎలాంటి రిమార్కు లేకుండా సుదీర్ఘ సేవలు అందించి, శ్రీనివాస్ ఉద్యోగ వర్గాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఆర్డిఓ దాసిరాజు మాట్లాడుతూ వివాద రహితుడుగా శ్రీనివాస్ సేవలందించడం గొప్ప విషయం అని అన్నారు. రిటైర్ అయిన వారు ఎవరైనా సరే డబ్బులు తదనంతరం వారసులు ల కు ఇచ్చుకోవాలి తప్ప ముందుగా కుమారులకి ఇచ్చివేస్తే చర్మాంకంలో ఇబ్బందులకు గురి అవుతూ ఉన్నవారు ఎంతోమంది తను వద్దకు వస్తున్నారని ఈ విషయం లో జాగ్రత్త పడాలని కోరారు. ఈ సభలో జన సేన నేత బి చిన బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ లు సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, బి . వి గిరి, జడ్పిటిసి నడపన గోవిందరాజులు నాయుడు, డిఈ లు కే దుర్గా రామస్వామి, బివి రమణ, ఏఈలు అశోక్, కనకారావు, సురేష్ బాబు, బుజ్జేశ్వరరావు, మోహన్ రావు, టి శ్రీనివాస్, రవి రాజు, తదితరులు శ్రీనివాస్ సేవలని కొనియాడారు. శ్రీనివాస్ కుమారులు మనోజ్, దిలీప్ లు మాట్లాడుతూ క్రమశిక్షణ, జీవితంలో ఎలా అభివృద్ధి చెందాలో తన తల్లి,తండ్రి వద్ద నుంచే నేర్చుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఆర్డీవో దాసిరాజు చేతుల మీదుగా ఉద్యోగ విరమణ పొందిన మండెల శ్రీనివాస్, లక్ష్మీ ప్రభ దంపతులను ఘనంగా సత్కరించారు. సభకు లోకేష్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెచ్చేట్టి బాబు, జీవి, రజని కుమార్,ఏఈ వివి రమణ, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి టి మూర్తి బాబు,, డిటిడిసి బాబు,కాంట్రాకర్లు విజయ బాబు, అడ్డాల రామారావు,అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, అన్ని గ్రామాలగ్రామ కార్యదర్శులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విమల భాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా మిఠాయిలు పంపిణీ

### మృతి చెందిన వారికుటుంబ సభ్యులకుఆర్థిక సాయం చేసిన సామినేని విమలాభాను





జగ్గయ్యపేట మార్చి 31 మనం న్యూస్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను ముస్లిం మహిళలు చిన్నారులకు మిఠాయిలను పంపిణీ చేశారు. అలానే ఇటీవల మృతి చెందిన ముస్లిం కుటుంబాలకు చెందిన మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.రంజాన్ పర్వదినం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం మంగలి బజార్ లోని జెండా చెట్టు సెంటర్ నందు సామినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు, చిన్నారులకు స్వీట్స్ ను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను గారి సతీమణి ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి సామినేని విమలభాను అందించారు.

**విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత.**

బిజగ్గయ్యపేట పట్టణం మంగలి బజార్ కు చెందిన షేక్ గఫూర్, షేక్ పాషా లు ఇటీవల కాలంలో మరణించారు అనే విషయాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి సామినేని విమలభాను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు షేక్ సిరాజున్ సత్తార్, కాశీ అనురాధ కిషోర్, వీరమహిళలు చిలుకూరి శిరీష, బొమ్మిశెట్టి శారద, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో ఘనంగా రంజాన్ వేడుకలు





కిక్కిరిసిన ఈద్గా మైదానం..పోలవరం, మార్చి 31(మనం న్యూస్ ): పోలవరం మండలంలో స్థానిక భాను సినిమా హాల్ సమీపంలో నున్న ఈద్గా మైదానంలో సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు ప్రత్యేక సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు.చంద్ర దర్శనం ప్రారంభమై క్రమ శిక్షణ దాతృత్వం, ధార్మిక చింతనలతో ముప్పై రోజులు భక్తిశ్రద్ధలతో లింగ బేధం లేని అలింగనమే అమితానందపురక్షగా ఆధ్యాత్మికతతో అంతరంగా శుద్ధికి తొలిశుద్ధిగా పవిత్రను పవిత్రంగా పరిమళింపజేసే పర్షియన్ ఉపవాస దీక్షలను షావ్వాలు మాస నెలవంక దర్శనంతో ముగించుకొని రంజాన్ పండగనుముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు సేమ్యాలు,బిర్యానీలు పంచిపెట్టి హిందూ ముస్లిం భాయి భాయి అని భిన్నత్వంలో ఏకత్వం అని చాటిచెప్పారు. స్థానిక ముస్లింలతో పాటు, ఇతర రాష్ట్రాల నుండి పోలవరం ప్రాజెక్టు లో పని చేసేందుకు వచ్చిన సిబ్బంది, కార్మికులు పెద్ద ఎత్తున ఈద్గా మైదానానికి వచ్చి ప్రత్యేక ప్రార్ధనల లో పాల్గొన్నారు. మత గురువు రంజాన్ విశిష్టతను,ఉపాసదీక్షల గొప్పదనాన్ని తన బోధనల ద్వారా వివరించారు. స్థానిక మసీదు వీధి యువకులు ఈద్గా మైదానానికి వచ్చిన వారికి సేమ్యాలు, శీతల పానీయాలు పంపిణీ చేశారు. అనంతరం ముస్లింలు పెద్ద ఎత్తున స్థానిక బరేల్ గ్రౌండ్ కి వెళ్లి తమ పూర్వీకులకు నివాళులర్పించి, సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ ప్రార్ధనలలో మసీదు ప్రెసిడెంట్ యాసిన్, సెక్రెటరీ సంధాని,కోశాధికారి సలీం, మాజీ మసీదు ప్రెసిడెంట్ ఖాదర్ వలీ బాబా, మహబూబ్ జానీ, భాష ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున వచ్చిన ముస్లింలు పాల్గొన్నారు.

మనం

మంగళవారం 01 - 04 - 2025

## పసిబిడ్డకు ప్రాణదానం చేసిన పుట్టగుంట




హనుమాన్ జంక్షన్ :మార్చి 31. మనం న్యూస్ బాపులపాడు మండలం బొమ్ములూరుకు చెందిన ఆరు నెలల బాలుడు సోదిమెళ్ల అశ్విన్ కు ప్రాణ గండం తప్పింది.పుట్టుకతోనే మల ద్వారం లేకుండా జన్మించిన అశ్విన్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు..ఇతడికి రెండు సార్లు శస్త్రచికిత్స చేయాల్సి ఉందని, ఇది చాలా సంక్లిష్టమైనది, ఖర్చుతో కూడుకున్నది కావడంతో తల్లిదండ్రులు రవికుమార్, రాజాకుమారి దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారు..శస్త్రచికిత్సకు లక్షల్లో ఖర్చవుతుందని, పైగా ప్రాణాలకు పూర్తి భరోసా ఇవ్వలేమని వైద్యులు చెప్పడంతో తల్లడిల్లిపోయారు.బాలుడి తల్లి రాజాకుమారి స్వగ్రామం బాపులపాడు మండలం బొమ్ములూరు కావడంతో స్థానిక టీడీపీ నాయకుడు గండేపూడి నితీష్ ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం పారిశ్రామికవేత్త, పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ పుట్టగుంట సతీష్ కుమార్ ను ఆశ్రయించారు.. వెంటనే స్పందించిన ఆయన విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ ఎండీ రమణమూర్తితో మాట్లాడారు.బాలుడికి శస్త్రచికిత్స చేయాలని, కోరారు.దీనికి రమణమూర్తి కూడా సానుకూలంగా స్పందించి తన వంతు తోడ్పాటు అందిస్తానని చెప్పారు. వైద్య ఖర్చులకయ్యే మొత్తాన్ని తానే భరిస్తానని పుట్టగుంట హామీ ఇచ్చారు.దీంతో ఆంధ్రా హాస్పిటల్ లో తొలుత ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. తదుపరి పరీక్షల అనంతరం ఈ కేసుని ఓ ఛాలెంజ్ గా తీసుకున్న సీనియర్ వైద్యులు డాక్టర్ పీవీ రామారావు, డాక్టర్ దండమూడి మేఘన ఆధ్వర్యంలోని వైద్య బృందం గత సంవత్సరం%శీ% సెప్టెంబర్ లో మొదట, ఇటీవల రెండో శస్త్ర చికిత్స నిర్వహించారు.చిన్నారి అశ్విన్ పెను ఆపద నుంచి సురక్షితంగా బయటపడ్డాడని, ప్రస్తుతం బాలుడు కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. తమ బిడ్డ ప్రాణాలు కాపాడిన పుట్టగుంట సతీష్ కుమార్ కు బాలుడు తల్లిదండ్రులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాపా డిజిటల్ లాన్సర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం




హనుమాన్ జంక్షన్ : మార్చి 31 మనం న్యూస్ రాపా డిజిటల్ లాన్సర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ను ఆదివారం ఉదయం పారిశ్రామికవేత్త, విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ,డాక్టర్ పుట్టగుంట సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార కార్యకలాపాలను సంస్థ అభివృద్ధికి తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.రోజ రోజుకు పెరుగుతున్న టెక్నాలజి కి అనుగుణంగా రాపా డిజిటల్ లాన్సర్ టెక్నాలజీస్ దూసుకు వెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు అరుణ్, అజిత్, పూజిత్ మాట్లాడుతూ, "రాపా డిజిటల్ లాన్సర్ టెక్నాలజీస్ లక్ష్యం నాణ్యతతో కూడిన డిజిటల్ మార్కెటింగ్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా నైపుణ్యం కలిగిన ఫ్రీలాన్స్ నిపుణులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కంపెనీ ఆధ్వర్యంలో అనే విభాగం ద్వారా డిజిటల్ మార్కెటింగ్, గ్రాఫిక్ డిజైన్, వీడియో ఎడిటింగ్, మరియు వెబ్ డెవలప్‌మెంట్ వంటి సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరి శ్రీనివాసరావు, లయన్ తాడి రంగారావు,లయన్ నందిగం స్వామి, వడ్డి వాసవీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను అరికట్టేందుకు 100 సిసి కెమెరాలు ఏర్పాటు

### ఎస్సై వీరభద్రరావు



ముదినేపల్లి మార్చ్ 31 మనం న్యూస్ : నేరశాతాన్ని అరికట్టేందుకు ముదినేపల్లి మండలంలో 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన్నట్లు ఎస్సై వీరభద్రరావు అన్నారు. ముదినేపల్లి పీఎస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదినేపల్లి వై జంక్షన్ , కైకలూరు రోడ్ , గురజ సెంటర్ , వడాలి , సింగరాయపాలెం , కొత్తపల్లి , వైవాక ప్రధాన కుడళ్ళ వద్ద , బీసీ హాస్టల్స్ , పాఠశాల , కళాశాలల ముఖ్యమైన స్థలాల్లో ఈ సీసీ కెమెరాలు నిరంతరం నిఘా ఉంటుందన్నారు. నిఘా నీడలో ముదినేపల్లి మండలం ఉంటుందని శాంతిభద్రతల పరిరక్షణకు దోహద పడుతున్నాయన్నారు. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## జగ్గయ్యపేటలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు



జగ్గయ్యపేట మార్చి 31 మనం న్యూస్ జగ్గయ్యపేటలో చలివేంద్రాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో మహాలక్ష్మి ఫైర్ బ్రాండ్ ఎదురుగా జక్కులూరి సురేష్ బాబు ,కనపర్తి సత్యంబాబు, మార్కపూడి బాబు సుభాష్ ప్రభాకర్ రమేష్ బాబు తదితరులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వేసవి దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యం చలివేంద్రాలను ఏర్పాటు చేయటం అభినందనీయమని వేసవి పూర్తయ్యే వరకు చలివేంద్ర న్నీ కొనసాగించాలని నిర్వాహకులను సిఐ వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత కంటి వైద్య శిబిరం

## 98 మందికి వైద్య పరీక్షలు



అమలాపురం మార్చి 31 మనం ప్రతినిధి సరిపల్లి పంచాయతీ కార్యాలయం నందు జె. యస్. డి రాజు చారిటబుల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం ను సరిపల్లి గ్రామ సర్పంచ్ గెద్దం స్వరూప సురేష్ బాబు సోమవారం ప్రారంభించారు , ఈ కార్యక్రమం లో ఆర్. తేజస్విని ఆప్ తో మెట్రిస్ట్ , జె.యస్ డి రాజు, పి. వెంకటేష్, సి హెచ్ . చిట్టిబాబు, యస్ ఈశ్వరరావు పాల్గొన్నారు, ఈ శిబిరం లో 98మంది పరీక్ష చేయించుకొన్నారు. కొంతమంది కి ఉచితంగా కళ్ళజోడ్లు పంపిణి చెయ్యటం జరిగింది.

## ఉండి ఎన్ టివి రిపోర్టర్ వెంకట్ మృతి



ఉండి మార్చి 31 మనం న్యూస్ : మండల కేంద్రం అయిన ఉండి లో ఎన్ టీ వి రిపోర్టర్ గా పని చేస్తున్న ఆకుల వెంకట్ ఈ సోమవారం ఉదయం విజయవాడలో ఒక ప్రవేటు ఆసుపత్రిలో కామెర్ల వ్యాధితో బాధపడుతూ తన తుది శ్వాస విడిచారు . వెంకట్ మృతి పట్ల జర్నలిస్ట్ సంఘాలు , రాజకీయ పార్టీల నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేసారు . ఆప్యాయంగా పలకరించే సోదర సమానుడు మరణం బాధాకరం వెంకట్ కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ పిన్న వయసులో మరణించడం చాల బాధాకరమైన విషయం ఆయన కుటుంబం మనోధైర్యంతో ఉండాలని అన్నారు

## అప్పుల బాధతో మిర్చి కౌలురైతు కస్తూరి గోపి ఆత్మహత్య

### నివాళులు అర్పించిన నియోజకవర్గ వైసిపిఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు.

### ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతును ప్రభుత్వం ఆదుకోవాలి.వి వైసిపి డిమాండ్



జగ్గయ్యపేట మార్చి 31 మనం న్యూస్జగ్గయ్యపేట నియోజకవర్గంవత్సవాయి మండలం కొత్త వేమవరం గ్రామానికి చెందిన కస్తూరి గోపి అప్పుల బాధతో కౌలు రైతు ఆదివారం ఆత్మహత్య చేసుకున్నారు, జగ్గయ్యపేట స్థానిక ప్రభుత్వా హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించినారు, విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు హాస్పిటల్ కి వచ్చి వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. గ్రామంలో నాలుగు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని వడ్డీకి డబ్బు తెచ్చి నాలుగేళ్లుగా వ్యవసాయం చేస్తున్నారు. వరుసగా నష్టాలు రావడంతో పాటు ఈ ఏడాది మిర్చికి తెగుళ్ల కారణంగా దిగుబడులు రాలేదు. అప్పులు ఎలా తీర్చాలనే దానిపై వారం రోజులుగా భార్యతో అంటూ మదన పడుతున్న గోపి ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగారు వెంటనే కుటుంబ సభ్యులు వత్సవాయి లోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి జగ్గయ్యపేటలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, వైద్యం పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలిసి వైద్యశాలకు విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు కౌలు రైతు గోపి మృతదేహం వద్ద నివాళు లర్పించారు .కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోవిజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ డైరెక్టర్ నంబూరి రవి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు నరమనేని వెంకటేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి మన్నె అప్పారావు, దివ్వల రామారావు, తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం




పోలవరం, మార్చి 31(మనం న్యూస్):పోలవరం మండలం ఎంపీపీఎస్ పోలవరం 2 ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన డి.సత్యనారాయణ (డిఎస్ఆర్) ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయనను,ఆయన సతీమణిని పూలమాలతో, సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలను అంకిత భావంతో సమర్థవంతంగా నిర్వహిస్తూ బాల బాలికల విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ ఉపాధ్యాయునిగా సౌమ్యునిగా మంచికి మారుపేరుగా ఆయన నిలిచారన్నారు. ఆయన వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి డి.సత్యనారాయణ అని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100 శాతం విజయం సాధించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, పోలవరం సర్పంచ్ పాదుం పుష్ప, పట్టిసీమ సర్పంచ్ సుబ్బారావు శ్రీరామ్మూర్తి, తోటి ఉపాధ్యాయులు, బంధువులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## కులం పేరు తో దూసిస్తూ దాడి.



కాట్రేనికోన, మార్చి 31 మనం న్యూస్ బ్రహ్మ సమేధ్యం పంచాయతీ కి చెందిన మంచినీటి ట్యాంకులను స్థానిక సర్పంచ్ ఆదేశాలతో శుభ్రపరుస్తున్న నిమ్మితి నాగరాజు అనే వ్యక్తి పై బలుసుతిప్ప గ్రామానికి చెందిన సంగాని, వెంకటేష్ మరియు అతని అనుచరులు కులం పేరుతో దూషిస్తూ, దాడి చేశారని అదే గ్రామానికి చెందిన నిమ్మితి. నాగరాజు కాట్రేనికోన పోలీసులకు పిర్యాదు చేసాడు,,ఈ సందర్భంగా బాధితుడు నాగరాజు మాట్లాడుతు సుమారు 40 మంది ప్రజలు ఉండగా వారి సమక్షంలో నన్ను కొట్టడమే కాకుండా కాలితో తన్ని కులం పేరుతో దూషించాడు కాబట్టి నాకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని నా ఆత్మ అభిమానం దెబ్బతినేలా ప్రవర్తించిన సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపాడు.

## చొల్లంగి అప్పాజీ ని పరామర్శించిన అమలాపురం ప్రెస్ క్లబ్



అమలాపురం మార్చి 31 మనం ప్రతినిధి సీనియర్ పాత్రికేయులు చొల్లంగి అప్పాజీ మాతృమూర్తి యోగిని మృతి పట్ల వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అమలాపురం ప్రెస్ క్లబ్ సభ్యులు కొండేపూడి సత్యనారాయణ. పెయ్యల వెంకటేశ్వరరావు. దొమ్మేటి వెంకట్. ఆసు భరత్. శీలం సుబ్రహ్మణ్యం. గుత్తుల మూర్తి. కుడుపూడి సుబ్బారావు. చప్పిడి సుబ్రహ్మణ్యం. అరిగెల వసంత్. నల్లమిల్లి మోహనరావు. దాసరి శ్రీనివాస్ కోరుమిల్లి రాము. ఉటాల చిరంజీవి. విజయ్.కుడుపూడి సత్యనారాయణ. వైసిపి నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు. బొంతు గోవిందు శెట్టి. గోవ్వాల రాజేష్ దొమ్మేటి రాము. కదబరి శర్మ మాజీ శాసన సభ్యురాలు చిల్లా జగదీశ్వరి. జనసేన పార్టీ నాయకులు సుధా చిన్న. కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాసరావు పరామర్శించి యోగిని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు..

## విశ్రాంత జిల్లా జడ్జి మృతి



కాట్రేనికోన మార్చి 31 మనం న్యూస్ కాట్రేనికోనలోని రామస్వామి తోటకు చెందిన విశ్రాంత జిల్లా న్యాయమూర్తి నల్లా రాజా ప్రసాద్ బాబా 70. అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన అంత్యక్రియలను ఆదివారం రామస్వామితోటలో పూర్తి చేశారు .ఆయన గతంలో హైదరాబాద్ ,తెనాలి ,భీమిలి ,గుడివాడ ,గుంటూరు విశాఖపట్నం తదితరచోట్ల న్యాయమూర్తిగా పనిచేశారు. ఆయన మృతిపై స్థానిక సర్పంచి గంటి సుధాకర్ నల్ల నర్సింహ మూర్తి, జగడం బాలయోగి సి వి రావు, హరికిషోర్,అప్పాజీ గ్రామస్తులు సంతాపం తెలిపారు

## యువ కవికి ఉగాది పురస్కారం



కాట్రేనికోన మార్చి 31 మనం న్యూస్ ఉగాదిని పురస్కరించుకుని ఫోటోగ్రఫి అకాడమీ ఆఫ్ ఇండియా,జి. ఆర్. కె.పోలవరపు సాంస్కృతిక సమితీ వారు తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న వారికిగాను ఉగాది పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం లక్ష్మి వాడ గ్రామానికి చెందిన యువ కవి ఎలిపే మధు ఎంపికై తన కవితా గానం చేసి అందరి ప్రశంసలను అందుకున్నారు.విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత శ్రీ.పెనుగొండ లక్ష్మి నారాయణ గారి చేతుల మీదుగా మధు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కవులు , ఆయనను అభినందించారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులకు సరుకుల పంపిణీ




గాంధీనగర్ మార్చి 31 మనం న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 56 డివిజన్ లోని పాతరాజరాజేశ్వరి పేటలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు, రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులకు ఇంటింటికి సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని సెక్రటరీ నున్న కృష్ణ, కేదారేశ్వరపేట బీజేపీ మండల అధ్యక్షులు మాగులూరి లావిన్ బాబు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మన సామాజిక బాధ్యతలు, తాత్కాలిక అవసరాలు, మనుషుల సంక్షేమం పట్ల చూపించే మానవత్వాన్ని చాటిచెప్పే గొప్ప అవకాశం ఇచ్చిందని వారు అన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు వారి అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.మనందరి సహకారం, పరస్పర ప్రేమే సమాజంలో సత్సంస్థలను ప్రేరేపిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మన మనసులను ఒకటిగా కలిపి, సహానుభూతి, సహాయం యొక్క పవిత్ర భావనను ప్రబలింపజేస్తాయి. రంజాన్ పండుగతో సంబంధించి, మన సమాజంలో విశ్వాసాలు, సంస్కృతులు, ఆత్మీయతకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో కీలకంగా మారిందని అన్నారు. ఇందుకోసం, మన ప్రియమైన నాయకులందరికీ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తపింజరి పాముల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ



అమలాపురం మార్చి 31 మనం ప్రతినిధి కోనసీమ ప్రాంతంలో రక్త పింజరి పాములు సంచారం పెరిగిందని వీటి పట్ల ప్రజలు, పొలాల్లో ఉండే రైతులు జాగ్రత్తగా ఉండాలని స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ సూచించారు. అమలాపురం రూరల్ మండలం తోట్లపాలెం లో ఆయన మాట్లాడుతూ స్థానిక రైతుకు చెందిన ఆరు నెలల గర్భం తో ఉన్న ఆవు రక్త పింజరి కాటుకు మృతి చెందిందని తెలిపారు. గత వారం పాము కాటుతో జిల్లాలో ఇద్దరు మృతి చెందారని వేసవి నేపథ్యంలో పాములు పట్ల అప్రమత్తంగా ఉండాలని పాము కనిపిస్తే సమాచారం అందించాలని అయన కోరారు.

## నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడిగా సంధిపాము



ఇబ్రహీంపట్నం, మార్చి 31, మనం న్యూస్ మైలవరం నియోజకవర్గం ఐటీ వింగ్ అధ్యక్షుడిగా సందీప్ రాజేష్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైలవరంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ జోగి రమేష్ ను కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు మరియు ఏబీఎమ్ పేట యూత్ ఆధ్వర్యంలో సందీపము రాజేష్ కలిసి, మైలవరం నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులుగా తనను నియమించినందుకు వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు జోగి రమేష్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం సందీపము రాజేష్ మాట్లాడుతూ తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని రాబోయే రోజుల్లో నియోజవర్గంలో జోగి రమేష్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి సమస్యపై పోరాడుతామని తెలియజేశారు. అనంతరంజోగి రమేష్ రాజేష్ ను శాలువా కప్పి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జోగి రాము, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగిరెడ్డి, కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు, పలు మండలాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ మార్కెట్లోకి ఒప్పో ఎఫ్29 సిరీస్




గాంధీనగర్ మార్చి 31 మనం న్యూస్: నిజమైన డ్యూరబుల్ ఛాంపియన్ ఒప్పో ఎఫ్29 సిరీస్‌తో స్మార్ట్‌ఫోన్ మన్నికను, నెట్‌వర్క్ విశ్వసనీయతకు సరికొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. భారతదేశం కోసం తయారు చేసిన, భారతదేశంలో పరీక్షించిందిన ఎఫ్29 సిరీస్ ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, మిలిటరీ-గ్రేడ్ దృఢత్వం, అత్యుత్తమ కనెక్టివిటీని, శక్తివంతమైన బ్యాటరీ పనితీరును మిళితం చేస్తుంది. ఇవన్నీ రద్దీగా ఉండే నగర వీధుల నుంచి కఠినమైన భూభాగాల వరకు ప్రతి సవాలుకు సిద్ధంగా ఉండే పల్చని, సొగసైన డిజైన్‌లో ప్యాక్ అయి ఉంటాయి. భారతదేశంలోని వైవిధ్యమైన, విలక్షణమైన వాతావరణాలను తట్టుకునేలా వీటిని తయారు చేశారు. ఈనెల 29వ తేదీ సాయంత్రం 6:00 గంటల నుంచి ఒప్పో ఈ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, అన్ని ప్రధాన రిటైల్ అవుట్‌లెట్‌లలో ఎఫ్29 సిరీస్ ఫోన్లు అందుబాటులో ఉంటాయి.

## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తక్షణమే విరమించుకోవాలి

### ముస్లిల హక్కులను కాలరాసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన

### నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపిన దొనకొండ ముస్లిం మైనార్టీలు



గాంధీనగర్ మార్చి 31 మనం న్యూస్:ముస్లిం ప్రజల హక్కులను కాలరాసే విధంగా, విలువైన వక్ఫ్ ఆస్తులను కాజేయాలనే దురుద్దేశ్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లిం లకు వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకోరావాలని ప్రయత్నలు చేస్తుందని, ఈ చర్యలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరికిస్తుందని ముస్లిం సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మొట్ట మొదటి సారిగా ప్రతిపక్షలా అభ్య%శీ%తరాలను పరిగణలోకి తీసుకోకుండా మొండిగా ఈ బిల్లును తీసుకోరావలనే బీజేపీ కుట్రలను మేం ఎట్టి పరిస్థితిల్లో అంగీకరించమన్నారు. యావత్తు దేశ ముస్లిం సమాజం ఈ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల పోరాటం కొనసాగుతు%శీ%దని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తక్షణమే విరమించుకోవలని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు ఈదుల్ ఫితర్ (రంజాన్) నమాజుకు ముస్లిం ప్రజలు నల్ల రిబ్బన్లు ధరించి తమ నిరసనను వ్యక్త చేశారు.ఈ కార్యక్రమంలోముస్లిమ్స్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### జగ్గయ్యపేట

## సిఐ,ఎస్ఐలకు సిపిఐ ఆధ్వర్యంలో ఆత్మీయసన్మానం



జగ్గయ్యపేట మార్చి 31 మనం న్యూస్ రాష్ట్రం లోనే ప్రప్రథమంగా జగ్గయ్యపేట సర్కిల్ లో 509 సిసి కెమెరాలు ఏర్పాటు చేసినందుకు జగ్గయ్యపేట సీఐ పీ వెంకటే శ్వర్లును, ఎస్సైలు వెంకటేశ్వరరావు రాజు లను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు ప్రత్యేకంగా అభినందిం చారు.సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో దుస్సాలువ కప్పి, పుష్పగుచ్చాలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, పట్టణ సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసదుల్లా, ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ నాయకులు భాను,న్యాయవాది పారా రామారావు, డాక్యుమెంట్ రైటర్ చందు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ "ఉగాది ప్రతిభా పురస్కారం 2025" స్వీకరించిన కవి "బాలార్జున"











అమలాపురం మార్చి 31 మనం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వారు నిర్వహించిన ప్రభుత్వ ఉగాది వేడుకలలో కవి వ్యాసకర్త వ్యాఖ్యాత ప్రశంసా పత్రాల రచయిత తెలుగు భాష ఉపాధ్యాయులు బాలార్జున సత్యనారాయణ మాకే "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది ప్రతిభ పురస్కారం 2025" మరియు 'నగదు బహుమతి' స్వీకరించారు.అమలాపురం జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జరిగిన విశ్వావసు నామ ఉగాది వేడుకలలో ఈ పురస్కారం అందుకున్నారు.ఉగాది సంబరాలలో భాగంగా కవి సమ్మేళనంను తన వ్యాఖ్యానంతో అలరించారు. స్వయంగా రచించిన అమృత భాష కవితా పఠనం గావించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి బి.ఎల్.ఎన్.రాజకుమారి డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లయస్ బాల సరస్వతి మరియు జిల్లా అధికారులు బాలార్జునకు ఉగాది ప్రతిభ పురస్కారం 2025, ప్రశంసా పత్రం, అభినందన జ్ఞాపిక మరియు నగదు బహుమతిని అందించి పండిత దుశ్శాలువాతో సత్కరించారు. ప్రతి ఏటా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులలో సాహిత్య సాంస్కృతిక సౌరభాలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ భాషా అభ్యున్నతికి భాషా వికాసానికి తెలుగు భాషోపాధ్యాయుడుగానే కాకుండా కవిత్వం ద్వారా సామాజిక రుగ్మతలపై కలంతో తన గళంతో సమాజాన్ని చైతన్య పరుస్తూ, సామాజిక అంశాలపై తనదైన శైలిలో నూతన దృక్కోణంలో విశ్లేషణాత్మక వ్యాసాల రచయితగా,స్ఫూర్తిని రగిలించే వక్తగా, సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నడిపించే వ్యాఖ్యాతగా, విద్యార్థులకు నృత్యాలు, అభినయాలు,నాటికలు, మహనీయుల పాత్రధారణలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల దర్శకుడిగా తెలుగు భాషావికాసానికి కృషి చేస్తూ జాతీయ సాహితీ, కవి సమ్మేళనాలలో తన ప్రతిభను చాటుతూ అనేక కవితా సత్కారాలను స్వీకరించి , నూట అరవై ఎనిమిదికి పైగా ప్రశంసా పత్రాలను రచించిన రచయితగా,పలు కవితా పోటీలలో ఉత్తమ విజేతగా తన ప్రతిభతో రాణిస్తున్నారు. అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తూ శ్రీ శ్రీ కళావేదిక సియిఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో గత ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అమలాపురం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జాతీయస్థాయిలో తెలుగు భాషా దినోత్సవ సంబరాలు వివిధ రాష్ట్రాల నుండి 175 మంది కవులతో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించి సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలతో తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా అద్భుతంగా నిర్వహించారు.

## ఇప్పటి వరకు వరించిన పురస్కారాలు

1 తెలంగాణ సాహితీ సంస్థ నుండి "భాషా శ్రీ పురస్కారం"
2 వేదిక సీసీటీవీ వారి "వేదిక తెలుగు నంది పరిష్కారం"
3 త్రిరత్న బుద్ధ విహార్ నుండి "డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ పురస్కారం"
4 రాజరాజ నరేంద్రుడి "తెలుగు తేజం" జాతీయ పురస్కారం
5 ఫిలాంత్రోఫిక్ సొసైటీ వారి"మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు"
6 సర్వేపల్లి రాధాకృష్ణన్ "మెరిటోరియస్ టీచర్ అవార్డ్"
7 సాహిత్య అకాడమీ సౌజన్యంతో 'ఉగాది పురస్కారం'
8 ఢిల్లీలో జాతీయ "సాహితీ సమ్మాన్" జాతీయ ప్రతిభా పురస్కారం
9 హైదరాబాద్ లో 'కాకతీయ మహానంది' పురస్కారం
10 'డొక్కా సీతమ్మ' ఇన్స్పిరేషనల్ అవార్డు
11 పి టి యం "శ్రీశ్రీ మణిహార్" పురస్కారం
12 గోదావరి కల్చరల్ అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ వారి "తెలుగు తేజం" జాతీయ విశిష్ట పురస్కారం
13 తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ "సాహితీ తేజం"పురస్కారం
14.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో "కళా కిరీటి" పురస్కారం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉన్నతాధికారులచే ఉగాది పురస్కారం బాలార్జున అందుకోవడంపట్ల అమలాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి జి.సూర్య ప్రకాశం ,అమలాపురం మండల విద్యాశాఖాధికారి యస్.దుర్గాదేవి ,పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ , జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ,జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్థసారధి జాతీయ సభ్యులు పలువురు సాహితీవేత్తలు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# నిర్వాసితులకు ఆదుకోవాలి

### మన్నవ కృష్ణ చైతన్య





వేలేరుపాడు. మార్చి 31(మనం న్యూస్)పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన నష్టపోతున్న కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. మండలంలో పలు గ్రామాలలో సోమవారం సిపిఐ ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూపోలవరం ప్రాజెక్టును 45.72 కాంటూర్ పరిధిలో నిర్మించటంతో పాటు ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేయాలన్నారు. పోలవరం నిర్వాసితులను మండలం మొత్తం యూనిట్గా తీసుకుని ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరించాలన్నారు. నిర్వాసితులకు పూర్తి పరిహారం అందించడంతో పటు పునరావాస ప్రాంతంలో ఉపాధి చూపించాలన్నారు. గోదావరి ముంపు ప్రాంతాలలో వరదలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రోజు రోజుకు నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకమును త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు, నూజివీడు నియోజకవర్గంలో పేద ప్రజలు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వన సంరక్షణ సమితులకు కేటాయించిన భూములలో సమితి సభ్యులకు హక్కు కల్పిస్తూ పత్రాలు ఇవ్వాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇంటి స్థలం అర్హులైన పేదలకు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే 5 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం పట్టణాలలో ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్ళను డీ.డీ లు కట్టిన లబ్ధిదారులకు స్వాధీన పరచాలన్నారు.జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం పరిశ్రమలను స్థాపించి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. కోనేరు రంగారావు భూకమీషన్ సిఫార్సులను అమలు చేసి భూమి లేని నిరుపేదలకు అటవీ, బంజర్లు, మిగుల భూములు ఇతర ప్రభుత్వ భూములు సాగు భూములుగా పంపిణీ చేయాలన్నారు. పేద కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు గుర్తించి వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వసంతరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, బాడిశ రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శివకుమార్, కురిమల వెంకటేశ్వర్లు, తాటి దుర్గారావు, కట్టి రాంబాబు, కారం కుమారి, కారం రాజమ్మ, మిరియాల శివ, మిరియాల రాము తదితరులు పాల్గొన్నారు

# ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా మార్టేరు జంక్షన్లో శాంతియుత ర్యాలీ






### భారీగా పాల్గొన్న క్రైస్తవ నాయకులు,ప్రజలు,
### మాది భారత దేశమే, మేము భారతీయులమే అని నినాదించిన క్రైస్తవ సహోదరులు.

పెనుమంట్ర మార్చి 31 మనం న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా,ఆచంట నియోజకవర్గంలోని క్రైస్తవులు మార్టేరు జంక్షన్లో పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతికి నిరసనగా భారీ శాంతి ర్యాలీ,మానవహారం నిర్వహించారు.అలాగే పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై ప్రభుత్వం విచారణ వేగవంతం చేసి బాధ్యతులైన వారిని కఠినంగా శిక్షించాలని,కోరుతూనే క్రైస్తవులపై జరుగుతున్న దాడిని అరికట్టాలని,అంత మాత్రమే కాకుండా మేము భారతీయులమే మాది భారత దేశమే అని తెలియజేశారు.కాగా ఆచంట నియోజకవర్గం యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, మార్టేరు జంక్షన్ లో సోమవారం సాయంత్రం శాంతియుత ర్యాలీని భారీగా నిర్వహించారు. ఈ శాంతియుత ర్యాలీ కి ఆచంట నియోజకవర్గం లో ని 4 మండలాల నుండి వేలాదిమంది క్రైస్తవ నాయకులు, యూత్ నాయకులు, స్త్రీలసమాజ నాయకులు, విశ్వాసులు, క్రైస్తవ అభిమానులు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు,అభిమానులు ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజమండ్రిలో పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి చెందడం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ దీనిపై ఉన్నత న్యాయస్థానం సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.క్రైస్తవుల పై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వాలు నోరు మెదపడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి మతాలను వారు గౌరవించుకుంటూ అన్నదమ్ముళ్ల కలిసి మెలసి ఉండే అమాయక ప్రజల మధ్య కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం చిచ్చులు పెడుతూ ఏదో ఒక మతాన్ని వెనకేసుకొస్తూ లేనిపోని గొడవలు సృష్టించడం వల్లే ఇలాంటి దారుణాలు అఘాయిత్యాలు జరుగుతున్నాయని తీవ్ర ఆందోళన వెల్లడిశారు, కార్యక్రమంలో పలివెల ప్రేమ్ కుమార్,పాలపర్తి రాజబాబు, గెడ్డం సామ్యూల్ జాన్సన్, రెవరెండ్ జి ఎస్ కుమార్, వై కిషన్ కుమార్, బీడీవి ప్రసాద్, బి ప్రకాష్ రాజు, ఎస్ యోసేపు రాజు, సిహెచ్ రాజు,కోటే సామ్యూల్ రాజ్, ఐ. దేవిడ్రాజు,కె. దేవిడ్రాజు, ఎమ్మెస్ కుమార్, డి.ఆనంద్, జి.తిమోతిరాజ్, బొడ్డి. దేవిడ్ రాజ్, నన్నేటి పుష్పరాజ్, యాదాల రవిచంద్ర, పోతుముడి రామచంద్రరావు, పిల్లి నాగన్న, ఉనమట్ల మునిబాబు, కెతా గోపాలం, శర్మ ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధికారమదంతో బీసీ బిడ్డని కొట్టి చంపిన జనసేన రౌడీ మూకలను శిక్షించాలి

### వైస్సార్సీపీ నేత బడుగు బాలాజీ డిమాండ్



ఉండి మార్చి 31 ( మనం న్యూస్ )పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలం నందమూరు గ్రామానికి చెందిన లికాసాని రాజేష్ అనే 15 ఏండ్ల బీసీ బిడ్డ పై దాడి చేసిన జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుని సోదరుని కుమారులు జనసేన రౌడీ మూకలులిమైనర్ బాలుడు అని చూడకుండా చెంపలపై దారుణం గా కొట్టి కింద పడేసి గుండెలపై గుద్దడంతో శ్వాస ఆడక కింద పడి పోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకు పోవడం జరిగింది. ఆసుపత్రి వారు అప్పటికే మరణించడం జరిగింది అని తెలపడం జరిగింది. నిందుతులను కఠినంగా శిక్షించే వరకు బీసీ సంఘాలు అందరం పోరాటం చేస్తామని వైస్సార్సీపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి బడుగు బాలాజీ హెచ్చరించారు లితూర్పుగోదావరి పచ్చిమ గోదావరి జిల్లాలలో బీసీ బిడ్డలపై జనసేన రౌడీ మూకలు దౌర్జన్యం ఎక్కువైనది ప్రభుత్వం వారి వారి ప్రయోజనం కోసం బీసీ లను జనసేన పార్టీ నాయకులకు బలి పశువులగా చేయడం ఎంత వరకు సమంజమో ముఖ్యమంత్రి నారా చెంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచించుకోవాలి. తక్షణమే నిష్పక్షపాత విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాము. లేకపోతే బీసీల ఆగ్రహ జ్వాలల్లో కొట్టుకుపోవాల్సి వస్తుందని బాలాజీ హెచ్చరించారు

# స్టీల్ ప్లాంట్ ఉద్యోగి జే వి ఎస్ డి ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





జగ్గయ్యపేట మార్చి 31 మనం న్యూస్ జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఉద్యోగి జే వి ఎస్ డి ప్రసాద్ పదవి విరమణ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం, శ్రీరాం రాజగోపాల్ తదితర ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలిపారు. స్టీల్ ప్లాంట్లో గత 37 సంవత్సరాలుగా వి ఎస్ పి జే ఎల్ ఎం జనరల్ ఫోర్ మెన్ గా, ఏఐటీయూసీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ సెంట్రల్ కమిటీ సభ్యునిగా పనిచేస్తూ పదవి విరమణ చేస్తున్న జె వి ఎస్ డి ప్రసాద్ ,లక్ష్మి దంపతులకు ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ లు పాల్గొనిఆత్మీయ సత్కారాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జేఎల్ఎం ఇన్చార్జ్ నాగరాజు, వి ఎస్ పి జే ఎల్ ఎమ్ ఉద్యోగులు, పూర్వ ఉద్యోగులు, జె వి ఎస్ డి ప్రసాద్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని ప్రసాద్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ నేతలు గట్టిడి దుర్గాప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



కుక్కునూరు,మార్చి 31 ( మనం న్యూస్) మండలం కేంద్రంలోని రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం ముస్లిం సోదరులు,సోదరీమణులు, పిల్లలు, పెద్దలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఒకరికినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం పలువురు పేదలకు ఆర్థిక సహాయం చేసారు.నెల రోజుల ఉపవాసదీక్ష అనంతరం మొదలయ్యే షవ్వాల్ నెల ఆరంభమైన మొదటి రోజున జరుపుకునే పండుగే ఈద్ ఉల్ ఫితర్ అని నమాజ్ చదివించిన ఇమామ్ లు తారిక్ అన్వర్, నయీమ్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదీనా మస్జిద్ ప్రెసిడెంట్ షేక్.చాంద్ పాషా, వైస్ ప్రెసిడెంట్ ఖాదర్ బాబా,మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ సందర్బంగా మస్జీద్ లో ప్రత్యేక ప్రార్థనలు

### రాష్ట్రంలో శాంతి సమాధానం, ప్రజల మధ్య ఐక్యమత్యం ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు షేక్ వలియా బిలాల్ మస్జీద్ గౌరవ అధ్యక్షులు.





ఆత్రేయపురం మార్చి 31 మనం న్యూస్. పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా, ర్యాలి మస్జీద్ లో షేక్ వలియా బిలాల్ మస్జీద్ గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వలియా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో నిష్టా నియమాలతో నలభై రోజులు ఉపవాసం ఆచరించిన అనంతరం రంజాన్ పండుగను జరుపుకోవడం ముస్లింల జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో దేశంలో, రాష్ట్రంలోని ప్రజలందరూ ఒకరికొకరు సహోదర భావం కలిగి జీవించాలని, సుఖ సంతోషాలను ప్రతిఒక్కరికి అనుగ్రహించాలని, ఎటువంటి ఘర్షణలు లేకుండా శాంతి సమాధానం ప్రసాదించాలని అల్లాహ్ ను ప్రార్థించమన్నారు. సర్వమతాల సారాంశం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో .షేక్ వలియా బిలాల్ మస్జీద్ గౌరవ అధ్యక్షులు, మహమూద్ షరీఫ్ జమాత్ ఏ ఇస్లామి హింద్ సెక్రటరీ సమీర్, బాబ్జి గౌస్, ఆదాము, తాసు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన యువనాయకుడు సంజీవ్



రావులపాలెం మార్చి 30 మనం న్యూస్. దేశ వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకొంటున్న వేళ కొత్తపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే బండారు సత్యనందరావు తనయుడు, యువ నాయకుడు బండారు సంజీవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ ముస్లిం సోదరుల జీవితాల్లో శాంతి, సమాధానం, సుఖసంతోషాలను నింపాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు, దైవ చింతనతో కూడిన ప్రార్థనలు, జకాత్, ఫిత్రా వంటి దాన ధర్మాలు సమాజంలో సోదరభావాన్ని నెలకొల్పిన తరుణాన ముస్లిం సోదరీ, సోదరులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు.